నీలగిరి నిత్యపద్యం

ఆటవెలది

మామిడి, వెలగుసిరి, మారేడు, చింతయు,
రావి, నిమ్మ, మర్రి రక్షచేయు
పెంచుమయ్యనవియు పెక్కుగా
భువియందు
నలకబోకుమయ్య నరుడ నీవు

విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక : 113 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 22-7-2025 పేజీలు -8 | వెల: రూ. 5.00




## తొలిరోజు లోక్‌సభలో గందరగోళం

- విపక్షాల నిరసనల మధ్య నేటికి వాయిదా

**న్యూఢిల్లీ, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలిరోజే వాడీవేడిగా జరిగాయి. పెహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్, ఎయిర్ ఇండియా ప్రమాదాలపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సింధూర్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంపై నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ -మిగతా 2 లో



## మాట్లాడేందుకు చాన్స్ ఇస్తలేరు

- విపక్ష నేత రాహుల్ గగ్గోలు
- ఇది హక్కులను కాలరాయడమే
- అధికార పక్ష నేతలకే ఎక్కువ సమయం
- కొత్త విధానాలను సృష్టించుకున్న ఎన్డీఏ సర్కారు
- సర్కారు తీరుపై మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,-జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):.**
లోక్ సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న తనకు సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని -మిగతా 2 లో



## చిరునవ్వులు పంచేందుకు ప్రయత్నిస్తున్నాం..

### గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంపై కేటీఆర్ హర్షం

**హైదరాబాద్,**
గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం ద్వారా విరాళాలు, సంక్షేమ కార్యక్రమాలు చేయడం ద్వారా చిరునవ్వులు పంచేందుకు ప్రయత్నిస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంతో స్ఫూర్తిపొంది ఎంతో మంది ఇందులో భాగస్వాములవుతూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పారు. ప్రతిభావంతులైన వారి బంగారు భవిష్యత్తు కోసం సాయం చేయడానికి ముందుకొస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతగా ఉండాలన్నారు.గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమం స్పిరిట్‌తో ప్రముఖ న్యూరోఫిజిషియన్ డాక్టర్ చంద్రశేఖర్ పాతకోటి, ఆయన సతీమణి డాక్టర్ ప్రణయవాణి పేద వైద్య విద్యార్థినికి సాయం చేసేందుకు ముందుకొచ్చారని తెలిపారు. పేదింటికి చెందిన ప్రతిభావంతురాలైన విద్యార్థిని సుస్మిత వైద్య విద్య కోసం లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేసి స్ఫూర్తిదాయకంగా నిలిచారని అన్నారు. అలాగే మహబూబ్ నగర్ జిల్లా తిరుమలగిరి తండాకు చెందిన ప్రతిభావంతమైన నిరుపేద విద్యార్థి చంద్రశేఖర్, పైచదువుల కోసం ల్యాప్‌టాప్ అవసరం ఉన్న విషయం తెలియడంతో వెంటనే స్పందించిన వ్యాపారవేత్త నాయిని వెంకటేశ్వర రెడ్డి -మిగతా 2 లో



## పార్టీ ప్రయోజనాల కంటే దేశమే గొప్ప

### ఆపరేషన్ సింధూర్ తో శక్తి రుజువు చేశాం..

- మన సైనిక శక్తి,సామర్థ్యాన్ని ప్రపంచం చూసింది..
- మన పరిజ్ఞానాన్ని విదేశాల్లో అడుగుతున్నారు
- నక్సలిజాన్ని అంతం చేసే దశలో ఉన్నాం
- శుభాంశు యాత్ర స్ఫూర్తిదాయకం.
- పార్లమెంట్ సమావేశాలకు ముందు మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ-జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పార్టీ ప్రయోజనాలకంటే దేశమే ముఖ్యమని పేర్కొన్నారు భారత ప్రధాని మోదీ.. ఆపరేషన్ సిందూర్ తో మన ఆర్మీ శక్తిసామర్థ్యాలు ప్రపంచ దేశాలు గర్తించాయని చెప్పారు. వర్షాకాల పార్లమెంట్ సమావేశాల కోసం లోక్ సభకు వచ్చే ముందు ప్రధాని మీడియాతో మాట్లాడుతూ, ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ -మిగతా 2 లో



## 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

- సాధ్యం కాదని తెలిసీ బీసీ ఓట్ల రాజకీయం
- రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు
- ఢిల్లీలో మీడియా సమావేశంలో బీజేపీ అధ్యక్షుడు రామ్

**న్యూఢిల్లీ జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు- బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా -మిగతా 2 లో

## సినీ సెలబ్రిటీలకు షాక్

- బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం
- రానా,విజయ్ దేవరకొండ,ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు
- విచారణకు రావాలని ఆదేశించిన ఈడి

**హైదరాబాద్,**
బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురిని -మిగతా 2 లో





## వేసవిలోను సాగునీరిచ్చిన ఘనత మనది

- హల్దీవాగులో లిఫ్ట్ ద్వారా నీరిచ్చి ఆదుకున్నాం
- కాంగ్రెస్ రాకతో పడిపోయిన భూముల ధరలు
- గజ్వేల్ కార్యకర్తల సమావేశంలో హరీష్ రావు విమర్శలు


**గజ్వేల్,**
భారత రాష్ట్ర సమితి హయాంలో వేసవిలోనూ పంటల సాగుకు తగినంత నీరు ఇచ్చామని సిదిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గతంలో హల్దీ వాగులో లిఫ్ట్ పెట్టి గద్దర్ వాళ్ల ఊరికి నీళ్లు వచ్చేలా చేశామని చెప్పారు. కేసీఆర్ పాలనను గద్దర్ కూడా మెచ్చుకున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. కాళేశ్వరంలను కావాలనే పండబెట్టారని అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన పార్టీ -మిగతా 2 లో



## ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా..!

### ఆరోగ్య సమస్యల కారణంగా, వైద్యుల సలహా మేరకు తక్షణం రాజీనామా చేస్తున్నట్లు వెల్లడి

**న్యూఢిల్లీ,**
భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ తన పదవికి సోమవారం రాజీనామా చేశారు. ఆరోగ్య సమస్యల కారణంగా, వైద్యుల సలహా మేరకు తక్షణం రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67 (ఎ) ప్రకారం ఆయన రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీకాలంలో సహకరించారని, ఇది తనకు చాలా ఆహ్లాదకరమైన అనుభవమని పేర్కొన్నారు. అలాగే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పాటు మంత్రివర్గానికి నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ప్రధానమంత్రి సహకారం నాకు ఎంతో విలువైందని.. ఆయన నుంచి నేనెన్నో విషయాలు నేర్చుకున్నానన్నారు. గతంలో ధన్‌ఖర్ మాట్లాడుతూ 'భగవంతుడు ఆశీర్వదిస్తే 2027 ఆగస్టులో పదవీవిరమణ చేస్తాను' అని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. గౌరవనీయులైన -మిగతా 2 లో



## మూడు దశల్లో 111 ఏటీసీలు

### వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలి

- జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలి
- తెలంగాణ రైజింగ్-2047 అనుగుణంగా ఏర్పాటు
- ఏటీసీలపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- హాజరైన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి

**హైదరాబాద్-జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ రైజింగ్-2047పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందుకు అనుగుణంగా అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్స్ అభివృద్ధి, పురోగతిపై అధికారులతో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నేడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కోర్సులు, శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏటీసీల అభివృద్ధి, పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయానికి అనుగుణంగా వీలైనంత త్వరగా ఏటీసీల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఏటీసీల అభివృద్ధి, పురోగతిపై ఆకస్మిక తనిఖీలు -మిగతా 2 లో

# పార్టీ ప్రయోజనాల కంటే దేశమే గొప్ప

(మొదటి తరువాయి)

సైనికుల సత్తా చూశామన్నారు. అందులో వందశాతం లక్ష్యాలను సాధించమని చెప్పారు. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని అంటూ . ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసిందన్నారు ప్రధాని. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తుచేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. . ఈ మధ్య కాలంలో తాను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోందని పేర్కొన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది అని పిలుపు ఇచ్చారు. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఇప్పటికే 90 శాతం నక్సలైట్ల స్థావరాలను ధ్వంసం చేశామని చెప్పారు.. కలుగులో ఉన్న మావోయిస్ట్ లను బయటకు రప్పించామన్నారు.. దేశంలో నక్సల్ ఉధ్యమం అంతరించినట్లేనని అన్నారు.. ప్రస్తుతం . మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అని మోదీ వెల్లడించారు.

**శుభాంశు యాత్ర స్ఫూర్తిదాయకం.**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు మోదీ. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ అని, . ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుంది అని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు ఎంతో లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడ్డాయని తెలిపారు.

# 42శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ మోసం

(మొదటి తరువాయి)

సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం. 42 శాతం బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లోకి తీసుకురాలేం. దానికి సుప్రీంకోర్టు అనుమతించదు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదని రామచంద్రరావు ప్రశ్నించారు. పార్టీని ఎలా నడిపించాలనే విషయంపై పెద్దల మార్గదర్శనం తీసుకునేందుకు ఢిల్లీకి వచ్చానని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్ రావు అన్నారు. 46 సార్లు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ దక్కలేదన్నారు. కానీ ప్రధానమంత్రి సహా కేంద్ర మంత్రులందరూ ఎప్పుడు అడిగితే అప్పుడు రేవంత్ రెడ్డికి సమయం ఇచ్చారని, మీ పార్టీ ముఖ్యమంత్రికి మీరే ఎందుకు సమయం ఇవ్వడం లేదు చెప్పాలన్నారు రామచందర్ రావు. మతపరమైన రిజర్వేషన్లను మేము వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టడం కేంద్రం బాధ్యత అని అని అంటున్నారని, లీగల్ ఒపీనియన్ లేకుండా ఆర్డినెన్స్ తీసుకువచ్చారన్నారు. తొమ్మిదో షెడ్యూల్లో పెట్టే అంశాలు కూడా న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయని కేశవనంద భారతి కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని, 2006లో అయ్యర్ కోహ్లీ కేసులో .. సుప్రీంకోర్టు మరోసారి కేశవనంద భారతి కేసు తీర్పు ను దగ్గర మరోసారి పునరుద్ఘాటించిం దన్నారు. తెలంగాణ బీసీలను తప్పుదోవ పట్టించేందుకు ముఖ్యమంత్రి ఆర్డినెన్స్ తెచ్చారని, న్యాయపర మైన చిక్కులు తెలిసి ...బీసీలను మోసం చేస్తున్నందుకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలన్నారు. బీసీ బిల్లుకు, ఆర్డినెన్స్ కు మద్దతు ఇచ్చాం.. వాటిని అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. ఎన్నికలు జరగకుండా ఉండేందుకు జరిగే ఎత్తుగడే ఈ మోసమని ఆయన ఆరోపించారు. తమిళనాడు తీర్పు నేపథ్యంలో ...తొమ్మిదో షెడ్యూల్ లో పెట్టే పరిస్థితి లేదని, పార్టీ క్రమశిక్షణ దాటితే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు రామచందర్‌రావు. నాయకులందరూ పార్టీ విధానాలకు లోబడే పని చేయాలని, ఈ అంశాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లామన్నారు. కాంగ్రెస్‌లో రేవంత్ రాజగోపాల్ రెడ్డి మధ్య సమస్యలు.. బీఆర్ఎస్ లో కవితకు పార్టీకి మధ్య గొడవలు ఉన్నాయన్నారు. ప్రతి పార్టీలోనూ గొడవలు ఉన్నాయి వాటిని అంతర్గతంగా పరిష్కరించుకుంటామన్నారు.

# మూడు దశల్లో 111 ఏటీసీలు

(మొదటి తరువాయి)

నిర్వహిస్తానని సీఎం వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో మూడు దశల్లో 111 ఏటీసీలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు అధికారులు. ఫేజ్-1లో 25, ఫేజ్-2లో 40, ఫేజ్-3లో 46 ఏటీసీలని అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. ఫేజ్-1, ఫేజ్-2లో ఇప్పటి వరకు 49 ఏటీసీలు అందుబాటులోకి వచ్చాయని వెల్లడించారు అధికారులు. ఏటీసీలను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు అవసరమైతే నైపుణ్యం కలిగిన నిర్మాణ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీనోమ్ వ్యాలీలో ఒక మోడల్ ఏటీసీని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఫార్మా, బయోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్ పరిశ్రమలకు అవసరమైన శిక్షణ అందించే కోర్సులు అక్కడ నిర్వహించాలని సూచించారు. అవసరమైన స్థలం కేటాయింపుతో పాటు అధునాతన సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.



**గిగ్ వర్కర్స్ పాలసీపై సమీక్ష**

గిగ్ వర్కర్స్ పాలసీపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు. గిగ్ కార్మికులకు ప్రతిపాదిత పాలసీని సమీక్షలో ముఖ్యమంత్రికి వివరించారు అధికారులు. గిగ్ వర్కర్స్‌కు చట్టబద్ధమైన గుర్తింపు అంశాన్ని పాలసీలో ప్రతిపాదించారు అధికారులు. సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించేలా ప్రతిపాదనలు చేశారు. గిగ్ కార్మికుల పాలసీపై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. గిగ్ కార్మికులకు సంబంధించిన పూర్తి డేటా ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ముఖ్యమంత్రి. సంక్షేమ నిధి ఏర్పాటు చేయడంతో పాటు గిగ్ వర్కర్లకు ప్రమాద బీమా, హెల్త్ ఇన్స్‌రెన్స్ సౌకర్యాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు

## వేసవిలోనూ సాగునీరిచ్చిన ఘనత మనది

(మొదటి తరువాయి)

కార్యకర్తల ముఖ్య సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులను గెలిపించుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజయకేతనం ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గిపోయాయని చెప్పారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టిందని హరీష్ రావు పేరొన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగుల ను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్ల మెకానిక్లు మాత్రమే బాగుపడ్డారని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్‌లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికి పోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందాం అని ఎమ్మెల్యే హరీష్ రావు నేతలకు సూచించారు. యాసంగికి సంబంధించి సన్న వడ్లకు బోనస్ రాలేదని విమర్శించారు.

## ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖర్ రాజీనామా..!



(మొదటి తరువాయి)

ఎంపీల నుంచి లభించిన ఆప్యాతతో పాటు అనుంబంధం అమూల్యమైందని.. తనకు జ్ఞాపకంగా నిలిచి ఉంటుందన్నారు. ఈ కాలంలో భారతదేశం అపూర్వమైన ఆర్థిక పురోగతి, అసాధారణ అభివృద్ధిని చూడడం, అందులో భాగం కావడం తనకు గర్వకారణంగా నిలువడంతో పాటు సంతృప్తినిచ్చిందన్నారు.ఈ సమయంలో దేశానికి సేవ చేయడం తనకు నిజమైన గౌరవమని, పదవికి రాజీనామా చేస్తున్న సమయంలో భారత్ అద్భుతమైన విజయాలపై తాను గర్వంగా ఉన్నానని, దేశ ఉజ్వల భవిష్యత్‌పై తనకు పూర్తి నమ్మకం ఉందన్నారు. వాస్తవానికి ఆయన ఐదేళ్ల పదవీకాలం 10 ఆగస్టు 2027న ముగియాల్సి ఉంది. జగదీప్ ధన్‌ఖర్ వృత్తిరీత్యా ఆయన న్యాయవాది. ఉపరాష్ట్రపతిగా ఎన్నికవడానికి ముందు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా సేవలందించారు.

# తొలిరోజు లోక్‌సభలో గందరగోళం

(మొదటి తరువాయి)

చేశాయి. అయితే ఈ విషయంపై తర్వాత చర్చల్లో అనుమతిస్తానంటూ స్పీకర్ ఓం బిర్లా చెప్పినా.. ప్రతిక్ష ఎంపీలు ప్రధాని మోడీ వివరణ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్యే.. సభ ప్రారంభమైన 20 నిమిషాలకే మధ్యాహ్నం వాయిదాపడింది. తిరిగి ప్రారంభమైన మళ్లీ 2 గంటలకు.. ఆ తర్వాత 4 గంటలకు వాయిదాపడింది. ఈ అంశాలపై ప్రతిపక్షాలు పట్టువీడకపోవడంతో స్పీకర్ ఓంబిర్లా సభను నేటికి వాయిదా వేశారు.

# మాట్లాడేందుకు చాన్స్ ఇస్తలేరు

(మొదటి తరువాయి)

విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వంలోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. సోమవారం లోక్ సభ సమావేశాల ప్రారంభ నేపథ్యంలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతగా లోక్ సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈవిధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు.

## చిరునవ్వులు పంచేందుకు ప్రయత్నిస్తున్నాం..

(మొదటి తరువాయి)

ల్యాప్‌టాప్, లక్ష రూపాయల చెక్కును అందజేశారని చెప్పారు. తెలంగాణ గురుకుల పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన చంద్రశేఖర్, నాయిని వెంకటేశ్వర రెడ్డి గారి మద్దతుతో అంచెలంచెలుగా ఎదుగుతూ, ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నాడని పేర్కొన్నారు.

# సినీ సెలబ్రిటీలకు షాక్

(మొదటి తరువాయి)

పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. జులై 23న దగ్గుబాటి రానా, జులై30న ప్రకాష్‌రాజ్, ఆగస్ట్6న విజయ్ దేవరకొండ, ఆగస్ట్ 13న మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసులో తెలిపారు. విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో వీరిని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు- తెలుస్తోంది. బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రెటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. సినీ సెలబ్రెటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులు మోసపోయినట్లు అధికారులకి ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ఈడీ అధికారులు, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఈడీ అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నారు.


## ముంబయి రైళ్లలో పేలుళ్ల కేసులో దోషులంతా నిర్దోషులే

-బాంబే హైకోర్ట్ తీర్పు

-ఐదుగురి మరణశిక్ష ధ్రువీకరణకు 'నో'

-ప్రాథమిక సాక్ష్యాధారాలు సమర్పించలేకపోయిన ప్రాసిక్యూషన్

**ముంబయి జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**




2006 జూలై 11న ముంబయి లోకల్ రైళ్లలో జరిగిన పేలుళ్లకు సంబంధించిన కేసులో దోషులుగా తేలి జైలు జీవితం గడుపుతున్న ఉన్న మొత్తం 12 మందినీ బాంబే హైకోర్ట్ సోమవారం నిర్దోషులుగా ప్రకటించింది. వారిలో ఐదుగురికి మోకా ట్రయల్ కోర్టు 2015 సెప్టెంబర్ 30న విధించిన మరణశిక్షను ధృవీకరించేందుకు నిరాకరించింది. మిగిలిన ఏడుగురు నిందితులకు విధించిన జీవిత ఖైదు శిక్షను కూడా రద్దు చేసింది. నిందితులకు వ్యతిరేకంగా ప్రాథమిక సాక్ష్యాధారాలు సమర్పించడంలో ప్రాసిక్యూషన్ విఫలమైందని తెలిపింది. ఘటనలో ఎలాంటి పేలుడు పదార్థాలను ఉపయోగించారో ప్రాసిక్యూషన్ చెప్పలేకపోయిందని వ్యాఖ్యానించింది. ఘటన జరిగిన 19 సంవత్సరాల నుంచి నిందితులు జైలులోనే ఉన్నారు.

**చిత్రహింసలు నేరాన్ని అంగీకరించాలంటూ బలవంతం**

ట్రయల్ కోర్టు గతంలో నిందితుడు వాహిద్ షేక్‌ను నిర్దోషిగా విడిచిపెట్టింది. అప్పటికే ఆయన తొమ్మిది సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. తమను క్రూరంగా హింసించారని, నేరాన్ని అంగీకరించాల్సిందిగా బలవంతం చేశారని నిందితుల పక్షాల డిఫెన్స్ న్యాయవాదులు చేసిన వాదనను అనిల్ కిలోర్, శ్యామ్ చందక్‌తో కూడిన హైకోర్ట్ బెంచ్ అంగీకరించింది. 'ఈ కేసులో నన్నే కాదు. మొత్తం 12 మందినీ ఇరికించారని ఎప్పటి నుంచో చెబుతున్నాం. ఈ రోజు మా నిర్దోషిత్వం నిరూపణ అయింది' అని వాహిద్ 'ది వైర్' పోర్టల్‌కు భావోద్వేగంతో తెలిపారు.

**2025 జూలై 22, మంగళవారం తెలుగు పంచాంగం (హైదరాబాద్)**




మాసం - పక్షం
మాసం: ఆషాఢమాసం (అమాంత)
పక్షం: కృష్ణపక్షం
తిథి
ద్వాదశి: జూలై 21 సాయంత్రం 9:39 నుంచి
జూలై 22 మధ్యాహ్నం 8:05 వరకు
త్రయోదశి: జూలై 22 మధ్యాహ్నం 8:05 నుంచి
జూలై 23 సాయంత్రం 6:04 వరకు
నక్షత్రం
మృగశిర: జూలై 21 రాత్రి 9:07 నుంచి జూలై 22 రాత్రి 8:10 వరకు
ఆర్ద్ర: జూలై 22 ర???? 8:10 నుంచి జూలై 23 రాత్రి 7:05 వరకు
శుభ సమయాలు
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:21 - 5:07
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 - 12:52
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 7:27- 9:04
యమగండం: మధ్యాహ్నం 11:55 - 1:32
దుర్ముహూర్తం: ఉదయం 11:05- 11:58, సాయంత్రం 5:57 - 6:50
వర్జ్యం: ఉదయం 8:11 - 9:59

# జిల్లా గర్వించదగ్గ శిల్పి బైరోజు చంద్ర శేఖర్

## ఆర్.లోకనాథ్ రెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్



**జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):.జిల్లా ప్రతినిధి. వనపర్తి.**
వనపర్తి జిల్లా గర్వించదగ్గ శిల్పి బైరోజు చంద్ర శేఖర్ అని మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి అన్నారు. ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్పకళా రంగంలో "ప్రతిభా పురస్కారం" అందుకున్న శిల్పి బైరోజు చంద్ర శేఖర్ ను వనపర్తి లో సోమవారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ.. వంశపారంపర్యంగా వస్తున్న శిల్పకళను చిన్ననాటి నుండి నేర్చుకొని ఎన్నో దేవాలయాలకు వందలాది విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు.నలభై ఏళ్లకు పైగా సాగిన ఆయన శిల్పకళా జీవితంలో ఇలాంటి అవార్డులను అందుకోవడం కొత్త ఉత్సాహాన్నిస్తుందని సాహితీ వేత్తగా,వ్యాఖ్యాతగా కూడా బైరోజు చంద్ర శేఖర్ కు మంచి గుర్తింపు ఉందని లోక్ నాథ్ రెడ్డి కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో బిజెపి నాయకులు విజయ్ సాగర్,సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, దేశి రాములు యాదవ్, వి.శ్రీనివాస్, బొజ్జి బాబు, డా.బి శ్యాం సుందర్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ వనపర్తి తొలి సమావేశం విజయవంతం



**వనపర్తి, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) తొలి సమావేశం సోమవారం ఎన్జీవో గెస్ట్ హౌస్‌లో జరగింది. టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు అంబటి స్వామి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గంగవరం రామకృష్ణారెడ్డి ప్రారంభభాషణం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సభ్యుల నమ్మకాన్ని చూరగొన్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం టిడబ్ల్యూజేఎఫ్ అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు.అధ్యక్షుడు అంబటి స్వామి మాట్లాడుతూ, విద్యా, వైద్య, ఇన్సూరెన్స్ అంశాలపై ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా గంగవరం రామకృష్ణారెడ్డిని విద్యా విభాగానికి, శాంతి సుజిత్‌ను వైద్య విభాగానికి, ప్రవీణ్, సాయికుమార్, మక్బూల్ పాషాలను ఇన్సూరెన్స్ విభాగానికి నియమించినట్లు తెలియజేశారు. సంఘాన్ని మరింత బలోపేతం చేయడంలో సభ్యులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశానికి జిల్లా ఆర్థిక కార్యదర్శి పవన్ కుమార్, ఉపాధ్యక్షులు రవి, శివన్న యాదవ్, కుమారస్వామి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు ఎండి నిరంజన్ భాష, జాతీయ కౌన్సిలింగ్ నెంబర్ సహదేవ్, జోగులాంబ గద్వాల జిల్లా పాత్రికేయులు, ఉప కార్యదర్శి కడమంచి శేఖర్, పెబ్బేరు మండల ఇంచార్జ్‌లు బాల ముకుందం, ప్రవీణ్ సాయికుమార్, ఎండి హజారుద్దీన్ తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# టాస్క్ రీజినల్ సెంటర్ ప్రారంభం

## నైపుణ్య అభివృద్ధికి కొత్త అడుగు






**భూపాలపల్లి, జూలై 21:**
భాస్కర్‌గడ్డలో టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నోలెడ్జ్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 16వ రీజినల్ సెంటర్‌ను సోమవారం జరగిన కార్యక్రమంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "నేటి యువతలో నైపుణ్యం లేనితనం ఉద్యోగాల్లో నిలబడలేకపోవడానికి ప్రధాన కారణం. ఇందులో మార్పు తేవడానికి ఈ కేంద్రం మలుపు తిప్పే అవకాశం. ప్రత్యేకించి సామాన్య కుటుంబాల విద్యార్థులకు ఇది సువర్ణావకాశం," అని పేర్కొన్నారు.ఈ సెంటర్ ద్వారా యువతకు ఐటీ, రిటైల్, ఫార్మసీ, హెల్త్‌కేర్, ఫినాన్షియల్ సర్వీసెస్ తదితర రంగాల్లో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు అనుగుణంగా శిక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. అంతేగాక, ఇండస్ట్రీతో ఒప్పందాల ద్వారా ప్లేస్‌మెంట్లు కల్పించి, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు టాస్క్ నిరంతరం కృషి చేస్తుందన్నారు.కార్యక్రమంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి, టాస్క్ ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ వారి ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

## జిల్లా చైర్మన్ అర్థం మనోహర్




**ఆమనగల్లు, జూలై 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
జిల్లా అందత్వ నివారణ సంస్థ లయన్స్ క్లబ్ ఆమనగల్లు రామ్ రెడ్డి లయన్స్ క్లబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు జిల్లా చైర్మన్ అర్థ మనోహర్ ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నిరుపేదలకు సేవలు అందించడమే లక్ష్యంగా లయన్స్ క్లబ్ సేవలు ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. శిబిరంలో కంటి వైద్యులు ఏం చంద్రశేఖర్ 54 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 22 మందిని ఐ ఓ ఎల్ ఆపరేషన్ నిమిత్తం రామ్ రెడ్డి లయన్ హాస్పిటల్ కు తరలించడం జరిగిందని పిఆర్ఓ పాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ అర్థ మనోహర్, కార్యదర్శి గంప శ్రీనివాసులు, నటరాజ్ యాదయ్య, క్లబ్ కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కొరివి వెంకటయ్య, దూదే రాజేందర్, కర్నాటి కొండల్ రెడ్డి, పిఆర్ఓ పాషా తదితరు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆరోపణలకు కాంగ్రెస్ కౌంటర్



**దుండిగల్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డి. పోచంపల్లిలో జరిగిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ యువ నేత బొంగునూరి కిషోర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఆయన ఖండించారు.ఎమ్మెల్యే కేపీ. వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చేసిన ఆరోపణలు న్యాయబద్ధం కాదని పేర్కొన్న కిషోర్ రెడ్డి, "కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జీర్ణించుకోలేకే విమర్శలు చేస్తున్నారు," అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్‌ను 'డ్రగ్గిష్టు, శాడిష్టు' అంటూ తీవ్ర పదజాలంతో విమర్శించారు."మాకు కేటీఆర్‌తో చర్చ అవసరం లేదు. దమ్ముంటే కేసీఆర్‌తో చర్చకు సిద్ధం. ఎక్కడైనా, ఎప్పుడైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం," అని కిషోర్ రెడ్డి అన్నారు. "హుందంగా మాట్లాడాలి అంటున్న ఎమ్మెల్యే వివేకానంద స్వయంగా దిగజారిన పదజాలంతో మాట్లాడుతున్నారు. గతంలో ఆయన తండ్రి సామానులు కూన శ్రీశైలం గౌడ్‌పై దాడికి పాల్పడిన సందర్భాన్ని మరచిపోవద్దు," అని గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ మధ్య వచ్చిన విభేదాలను మైనంపల్లి హన్మంత్ రావే పరిష్కరించారని, ఆయన వ్యక్తిత్వం, సేవాపరత స్థానిక కార్పొరేటర్లు, కౌన్సిలర్లు బాగా తెలుసునని కిషోర్ రెడ్డి చెప్పారు.

# అట్టహాసంగా అల్ఫోర్స్ "సంస్కృతి" వేడుకలు




**కరీంనగర్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో రేకుర్తిలో "సంస్కృతి" పేరుతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థుల్లో సృజనాత్మకతను, విద్యలో ఆసక్తిని పెంచే ఉద్దేశంతో ఈ వేడుకలు జరగగా, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం పొందినవారు ఘనంగా సన్మానితులయ్యారు.ఈ సందర్భంగా సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించగా, విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# యువత సామాజిక సేవలో ముందుండాలి

## ఢిల్లీలో స్వామివివేకానంద సేవా బృందం బ్రోచర్ ఆవిష్కరణ




**కల్వకుర్తి, జూలై 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక సేవ కార్యక్రమాల పై ప్రత్యేక బ్రోచర్ తెలంగాణ బిజెపి రాష్ట్ర ఆధ్యక్షుడు రాంచందర్ రావు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతులమీదుగా ఢిల్లీలోని తెలంగాణ భవన్ లోని గురజాడ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ యువజన అవార్డు గ్రహీత శివ కుమార్ సేవా బృందం ఆధ్వర్యంలో చేస్తున్న సేవ కార్యక్రమాలను అలాగే శివ అగ్రి క్లినిక్ ద్వారా రైతులకు అందిస్తున్న సేవల పై తెలంగాణ బిజెపి రాష్ట్ర అధికారులకు వివరించారు. అనంతరం నాయకులు సేవ బృందం సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాతి భరత్, రాష్ట్రపతి జాతీయ అవార్డు గ్రహీతలు జీవన్ కుమార్,జయ మారుతి,ఆభాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పోరాటాలు మీకెందుకు..

## ఈడీపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు..!



**న్యూఢిల్లీ** –జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్ )
కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీపై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కేసులో కర్నాటక సీఎం సిద్ధరామయ్య సతీమణి బీఎం పార్వతి, రాష్ట్రమతి బైరతి సురేశ్‌లకు జారీ చేసిన సమన్లు కర్నాటక హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు ఆదేశాలను ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. పిటిషన్‌ను పరిశీలించిన సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కే వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసును విచారించడం ఏమాత్రం ఇష్టం లేదని బెంచ్ స్పష్టం చేసింది. ఈడీని ఎందుకు రాజకీయ పోరాటలకు ఉపయోగిస్తున్నారంటూ ఘాటుగా ప్రశ్నించింది.రాజకీయ యుద్ధాలను ఓటర్ల ముందు జరగనివ్వాలి అని సొలిటర్ జనరల్‌తో సీజేఐ అన్నారు. 'మిస్టర్ రాజు దయచేసి మమ్మల్ని నోరు తెరవమని అడకండి. లేకపోతే మేం ఈడీ గురించి కొన్ని కఠినమైన వ్యాఖ్యలు చేయాల్సి వస్తుంది. దురదృష్టవశాత్తు నాకు మహారాష్ట్రలో కొంత అనుభవం ఉంది. మీరు దేశవ్యాప్తంగా ఈ హింసను కొనసాగించరు. ఓటర్ల ముందు ఈ రాజకీయ యుద్ధాలు జరగనివ్వండి. మిమ్మల్ని (ఈడీ) ఎందుకు.. ఉపయోగిస్తున్నారు? సింగిల్ జడ్జి అనుసరించిన నిర్ణయంలో ఎలాంటి లోపాలు కనిపించడం లేదు. విచిత్రమైన వాస్తవాలు, పరిస్థితుల్లో దాన్ని తోసిపుచ్చుతున్నాం' అంటూ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# తమిళనాడు సీఎం స్టాలిన్‌కు అస్వస్థత..


## – చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స



**చెన్నై**–జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్ )
తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఉదయం మార్నింగ్ వాక్ సమయంలో అస్వస్థతకు గురైనట్లు తెలిసింది. దీంతో కుటుంబ సభ్యులు సీఎంను అన్నా సలైలోని గ్రీమ్స్ రోడ్డులోని అపోలో హాస్పిటల్ కు తరలించారు. అక్కడ సీఎంకు చికిత్స కొనసాగుతోంది.'సోమవారం ఉదయం మార్నింగ్ వాక్ చేస్తున్న సమయంలో సీఎంకు కళ్లు తిరగడంతో ఆసుపత్రికి తీసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉంది. వైద్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన అన్ని పరీక్షలు చేస్తున్నాం' అని అపోలో హాస్పిటల్స్ మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ బీజీ తెలిపారు. ఈ మేరకు సీఎం ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు.

# బంగ్లాదేశ్ లో ఘోర ప్రమాదం

## పాఠశాలపై కూలిన శిక్షణ విమానం



**ఢాకా**–జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్ )
బంగ్లాదేశ్ లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. శిక్షణ విమానం ఓ పాఠశాల భవనంపై కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.బంగ్లాదేశ్ వైమానిక దళానికి చెందిన F-7 శిక్షణ విమానం సోమవారం ఢాకా లోని మైల్‌స్టోన్ స్కూల్, కళాశాల భవనంపై కూలింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయపడ్డారు. విమానం కూలిన వెంటనే ప్రమాద స్థలం నుంచి మంటలు, నల్లటి పొగ ఎగసిపడినట్లు స్థానిక మీడియా పేర్కొంది. సమాచారం అందుకున్న రెస్క్యూ సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పలువురు విద్యార్థులకు కాలిన గాయాలైనట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం 1:30 గంటల సమయంలో మైల్‌స్టోన్ కళాశాల క్యాంటీన్ పైకప్పును విమానం ఢీకొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులను ఉటంకిస్తూ స్థానిక మీడియా తెలిపింది.కాగా, F-7 జెట్ చైనా తయారు చేసింది. చైనా నిర్మిత F -7 కూలిపోవడం ఇది ఈ ఏడాదిలో రెండో ఘటన కావడం గమనార్హం. గత నెలలో మయన్మార్ వైమానిక దళానికి చెందిన F -7 ఫైటర్ జెట్ సాగింగ్ ప్రాంతంలో కూలిపోయిన విషయం తెలిసిందే. నెల వ్యవధిలోనే రెండు చైనా నిర్మిత F -7 జెట్‌లు కూలిపోవడంతో బీజింగ్ ఉత్పత్తి చేసే రక్షణ పరికరాల నాణ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# పాఠశాలల నుంచే పచ్చదన విప్లవం

## పర్యావరణ పరిరక్షణ సమితి– చెట్టు=అమ్మ నూతన ప్రయోగం





PARYAVARANA PARIRAKSHANA SAMITI
CHETTU = AMMA
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

మన సమాజ భవిష్యత్తు పర్యావరణంపై ఆధారపడి ఉంది. మారుతున్న జీవన విధానాలు, పర్యావరణ నాశనం, ఆరోగ్య సమస్యలు%ా% ఇవన్నీ కలిసి సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తున్న వేళ, మూల స్థాయిలో పరిష్కారాన్ని అందించాలన్న సంకల్పంతో పర్యావరణ పరిరక్షణ సమితి ముందుకొచ్చింది.
వారిచే ప్రారంభమైన గ్రీన్ ఇండియా – క్లీన్ ఇండియా – డ్రీమ్ ఇండియా ఉద్యమం, పిల్లల చేతి వెంట సమాజంలో దీర్ఘకాలిక మార్పును తీసుకురానుంది.

**–విద్యార్థుల ద్వారా సమాజ మార్పు**

ఈ ప్రాజెక్ట్ సారాంశం – పాఠశాల విద్యార్థులలో పర్యావరణం, ఆరోగ్యం, వ్యవసాయం, పౌర బాధ్యతలపై అవగాహన కల్పించడం. సమితి, ముందుగా ఒక పాఠశాలని ఎంపిక చేసి, విద్యార్థులకు పర్యావరణ విద్య, రైతులతో ప్రత్యక్ష అనుసంధానం, ఆరోగ్య–హైజీన్ శిక్షణలు అందిస్తుంది.
వాన నీటి సంరక్షణ, చెరువుల ప్రాముఖ్యత, మట్టికి తగిన పంటలు, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాల్లో పిల్లలు సూత్రపూర్వకంగా నేర్చుకుంటారు. రైతుల సాన్నిహిత్యం ద్వారా వ్యవసాయం పట్ల గౌరవం, భూమి పట్ల మమకారం పెరుగుతుంది.

**ఆరోగ్యంతో పాటు చట్టం పట్ల అవగాహన**

ఈ ఉద్యమం ప్రత్యేకత ఏమిటంటే, ఇది ఒకే కోణంలో నడవదు. ఆరోగ్య పరిరక్షణ, పరిశుభ్రత, సమతుల్యాహారం గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూనే, మద్యం, పొగత్రాగటం, డ్రగ్స్ వంటి అనారోగ్యకర అలవాట్లపై స్పష్టమైన మెన్టల్ హెల్త్ కౌన్సెలింగ్ కూడా అందిస్తుంది.
అంతేకాదు పౌర హక్కులు, పరిషత్ నుండి పార్లమెంటు వరకూ ప్రభుత్వ వ్యవస్థపై చైతన్యాన్ని పెంచుతుంది. చిన్న వయస్సులోనే బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఇది ఉత్తమ వేదిక.

ఇంటింటికీ చైతన్యం –
హాట్‌లైన్ పద్ధతిలో ఫీడ్‌బ్యాక్‌లి
7వ వారానికి విద్యార్థులు బృందాలుగా విడగొట్టి, ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తారు. చెట్లు నాటుదాం, ప్లాస్టిక్ పారద్దాం, ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం, హెల్మెట్ ధరిద్దాం వంటి అంశాలపై వీధి నాటికల రూపంలో సందేశాల్ని విస్తరించనున్నారు.
ఇదే సమయంలో విద్యార్థులు తమ ఫీల్డ్ విశ్లేషణలను WhatsApp హాట్‌లైన్ గ్రూప్ ద్వారా ఉపాధ్యాయులు, అధికారులు, జిల్లాకలెక్టర్ వరకు తెలియజేస్తారు. సమస్యలు సమయానికి పరిష్కారంకాలేకపోతే కలెక్టర్‌కు ఎస్కలేట్ చేసే విధానం వల్ల ప్రభుత్వ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుంది.
గ్రీన్ ఉపాధికి మార్గం
పర్యావరణ పరిరక్షణ సమితి దృష్టిలో ఉన్నది కేవలం చైతన్యం మాత్రమే కాదు ఉపాధికీ మార్గం. విద్యార్థులకు పర్యావరణ కేంద్రాలు, నేచర్ క్యూర్ ఆసుపత్రులు, పునరుత్థాన పనుల్లో అవకాశాలపై అవగాహన కల్పించనున్నారు. దీర్ఘకాలంలో వారు గ్రీన్ ఎంటర్‌ప్రెన్యూర్‌లుగా మారే అవకాశాన్ని అందిస్తోంది.

**ఒక సమగ్ర సామాజిక పరివర్తన పథకం**

గ్రీన్ ఇండియా – క్లీన్ ఇండియా – డ్రీమ్ ఇండియా ప్రాజెక్టు పేరులోనే దాని ఆత్మ ఉంది. పచ్చదనం, పరిశుభ్రత, అభివృద్ధి కలసి రావాలి. పిల్లలతో మొదలై ఇంటింటికీ, ప్రతి గ్రామానికీ విస్తరించే ఈ ఉద్యమం, విద్యతో బాటుగా సమాజ మేలుకే దోహదపడుతుంది.
ఇది ఒక ఎన్జీవో నిర్వహిస్తున్న సామాన్య కార్యక్రమం కాదు. ఇది ఒక విప్లవాత్మక ప్రక్రియ. పర్యావరణ పరిరక్షణ సమితి మిషన్ రూపంలో ప్రవేశపెట్టిన ఈ ప్రణాళిక పాఠశాలల నుంచి దేశవ్యాప్తంగా మార్పు పునాది వేయగలగడం ఆశాజనకం.
ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు, గ్రామస్థాయి నాయకత్వం ం ఈ ఉద్యమానికి మద్దతు తెలపాలి. ఎందుకంటే ఈ ఉద్యమం%ా% రేపటి భారత్‌ను పచ్చగా మలచే పునాది.

**వ్యాసకర్త**
బొజ్జ నిఖిల్



# కేరళ మాజీ సీఎం విఎస్ అచ్యుతానందన్ కన్నుమూత

## 101 ఏళ్ల వయసులో గుండెపోటుతో మృతి
## సిపిఎ ఏర్పాటు, ఉద్యమాల్లో కీలక భూమిక
## భూస్వాములపై పోరాటంలో అలుపెరగని నేతగా గుర్తింపు

**తిరువనంతపురం,** జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్ )
కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు సీఎంగా పనిచేసారు. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరు. 1923 అక్టోబరు 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన అచ్యుతానందన్.. లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు–.. ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత. బాల్యంలో పేదరికం



కారణంగా ప్రాథమిక స్థాయిలోనే చదువు ఆపేసి... దర్జీ దుకాణంలో, కొబ్బరి పీచు ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ.. జీవనం సాగించిన అచ్యుతానందన్ కార్మిక ఉద్యమంలో అడుగుపెట్టారు. 1940లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. స్వాతంత్ర్యానికి ముందున్న ట్రావెన్‌కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాటంలో భాగంగా జైలుకెళ్లటంతో ఆరంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా ప్రజా నేతగా ముఖ్యమంత్రి స్థాయికి చేరింది. 1964లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌ను వదిలేసి.. సీపీఎం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. 1967 నుంచి 2016 దాకా కేరళ అసెంబ్లీకి ఎన్నికైన ఆయన ఒకసారి (2006–2011) ముఖ్యమంత్రిగా, మూడుసార్లు విపక్షనేతగా వ్యవహరించారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో ఎన్నడూ వెనకంజ వేయని అచ్యుతానందన్... రాష్ట్రంలో భూ ఆక్రమణదారులపైనా ముఖ్యమంత్రిగా ఉక్కుపాదం మోపారు. ఈ చర్యలతో అనేకమంది వ్యతిరేకమైనా ఆయన వెరవలేదు. ప్రజలు.. పార్టీ మధ్య అంతరం వచ్చినప్పుడు మార్క్సిస్టు పార్టీ క్రమశిక్షణనూ పక్కనబెట్టి ప్రజల పక్షాన నిలబడటానికే పెద్దపీట వేశారు. ఈ క్రమంలో అవమానాలు ఎదురైనా తన నిజాయితీబాటను, నిరాడంబరతను ఏనాడూ వీడలేదు. పుట్టింది 1923లో అయినా... ఆధునిక అవసరాలను కూడా అర్థం చేసుకున్న నిత్య అధ్యయనశీలి. పాతతరంలో భూమి కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైనట్లుగా... సాంకేతిక ప్రపంచంలో సాఫ్ట్‌వేర్‌ల రూపంలో కొన్ని కంపెనీల గుత్తాధిపత్యం సాగుతోందని గుర్తించిన ఆయన... అందరికీ అందుబాటులో ఉండే ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ కోసం ఉద్యమించారు. 2016లో తన 93వ ఏట కూడా కమ్యూనిస్టులకు వీఎస్ విజయవీచిక అయ్యారు.

# మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ ఒకే వేదికపై

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఎలిగేడు, జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ధూళికట్ట జిల్లా పరిషత్ హై స్కూల్ 1994 -95 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మూడు దశాబ్దాల అనంతరం తమ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి అదే పాఠశాల వేదికగా మారింది. గురువులు, విద్యార్థులు ఆనాటి మధుర జ్ఞాపకాలను పునర్విహరించుకుంటూ , పరస్పరానురాగాలతో సన్మానాలు, సంభాషణలు జరిపారు.పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, “ఈ పాఠశాల కోసం మనం కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. చదువుకున్న రోజులు, గురువుల మార్గనిర్దేశం, బాల్యపు అనుభూతులు మళ్లీ మనసు తాకాయి,” అని చెప్పుకొచ్చారు. తమ జీవిత గమనంలో ఆ పాఠశాల పాత్రను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంలో ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ రావుతో పాటు


పూర్వ విద్యార్థి బత్తిని శ్రీనివాస్


ఆత్మీయ సమ్మేళనం లో మాట్లాడుతున్న ఆనాటి ఉపాధ్యాయుడు సిహెచ్ శ్రీనివాస్

ఉపాధ్యాయులు శంకరయ్య, సత్యనారాయణ, రాజయ్య, మనోహర్ రెడ్డి, శ్రీనివాస్, ప్రేమ్ సాగర్, దేవయ్య, లక్ష్మీనారాయణ, దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు. వారికి విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు.అలానే, పూర్వ విద్యార్థులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, లాలయ్య గౌడ్, ఎం. రమేష్, కుమార్ స్వామి, శ్రీనివాసరావు, జ్యోతిర్మయి, తిరుపతమ్మ, మంజుల, మాలతి తదితరులు కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.


# పర్యావరణ పరిరక్షణ సమితి యొక్క లక్ష్యాలు మరియు మిషన్

- లక్ష్యం

సుస్థిరమైన, ఆరోగ్యకరమైన జీవనవాతావరణం కోసంపర్యావరణాన్ని రక్షిస్తూ, ప్రజల ఆరోగ్యం, ఆయుష్షు పెంపుకు కృషి చేయడం.

పర్యావరణ పరిరక్షణ సమితి
చెట్టు = అమ్మ
Reg No. 643/2025
Nurture Nature, Promote Wellness

మిషన్

- శాస్త్రీయ పద్ధతుల్లో పర్యావరణ పరిరక్షణ
- గాలి, నీరు, నేలపై కాలుష్య నివారణ
- విద్య, సాంకేతికతతో ప్రజల్లో అవగాహన
- యువతకు పది వేల ఉద్యోగ అవకాశాలు
- అభివృద్ధి -పర్యావరణాన్ని సమతుల్యంగా ముందుకు నడిపించడం
- మాదకద్రవ్యాల రహిత భారత దేశ ఆవిష్కరణ
- భారతీయ సాంప్రదాయాల విస్తృత ప్రచారం


## ఘనంగా ఖర్గే జన్మదిన వేడుకలు




**కరీంనగర్, జూలై 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే జన్మదిన వేడుకలను నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేశారు. నేతలు ఖర్గే కి శుభాకాంక్షలు తెలిపి, పార్టీకి ఆయన అందిస్తున్న మార్గదర్శకంపై అభినందనలు తెలిపారు.

## కళ్ళకల్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### యువకుడి మృతి



**మనోహరాబాద్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని కూచారం ఫాంహౌస్ నుంచి మేడ్చల్ వైపు స్కూటీపై ప్రయాణిస్తున్న యువకులు కళ్ళకల్ గ్రామం వద్ద రోడ్డుప్రమాదానికి గురయ్యారు. బంగారమ్మ గుడి సమీపంలో వెనక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొట్టడంతో తేజ (19) అక్కడికక్కడే మృతి చెందాడు.గాయపడిన ప్రవీణ్, మురళిని మేడ్చల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, లోకేష్‌కు స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. రోడ్డు ప్రమాద వేగం, నిర్లక్ష్యం మరొక కుటుంబాన్ని విషాదంలో ముంచింది.

## ఘనంగా మల్లికార్జున ఖరిగే జన్మదిన వేడుకలు



**కల్వకుర్తి, జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు నిర్వహించారు.జన్మదిన సందర్భంగా కేకు కట్ చేశారు .నాయకులు జయంతి సందర్భంగా మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే భారత రాజకీయాల్లో ఒక గొప్ప నాయకుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడే వ్యక్తిగా పేరు పొందారు. ఆయన జీవితం, కష్టాల నుండి ఉన్నత స్థానానికి చేరిన ప్రయాణం అనేకమందికి స్ఫూర్తినిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీమ్ముల శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజమోదిన్, ఆంజనేయులు, పుస్తకాల రాహుల్, జమ్ముల శ్రీకాంత్, సంతు యాదవ్, రామకృష్ణ, ప్రవీణ్, రేష్మ, రెహానా, ఆరిఫ్, దున్న భాస్కర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మహేష్, పరశురామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెగడపల్లి ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి సహాయక నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. 11.09 లక్షల విలువైన 41 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వాలు మంజూరు చేయని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయబద్ధంగా అందజేస్తోందని తెలిపారు. ఉచిత బస్సు సౌకర్యంతో మహిళలకు ప్రయాణ భద్రత, ఆర్థిక ఉపశమన కల్పిస్తున్నామన్నారు. రైతులకు రైతు బంధు, రుణమాఫీ వంటి పథకాల ద్వారా మద్దతునిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై కమిషనరేట్ ప్రత్యేక చర్యలు



**కరీంనగర్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** నిషేధిత మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్పష్టంచేశారు. కమిషనరేట్‌లో నార్కోటిక్ సెల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ డాగ్ “రాంబో” సాయంతో విస్తృత తనిఖీలు చేపట్టారు.జమ్మికుంట పట్టణంలో ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, కిరాణా షాపులు, పాన్ శాపుల్లో తనిఖీలు కొనసాగాయి. మత్తు పదార్థాలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కమిషనర్ కోరారు. తనిఖీలు కమిషనరేట్ అంతటా నిరంతరం కొనసాగనున్నాయని స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థలపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చిన హరీష్ రావు



**గజ్వేల్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ విస్తృత సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు పెరుగుతోందని వెల్లడించారు. తాజా సర్వే ప్రకారం 31 జిల్లా పరిషత్ స్థానాల్లో 16 నుంచి 18 వరకు బీఆర్ఎస్ గెలుపు సాధించే అవకాశముందని ఆయన పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలపై నిలబడలేకపోయిందని, మహిళలకు స్కూటీ, రూ.2500 వేతనం, తులం బంగారం వంటి వాగ్దానాలు అమలవ్వలేదని విమర్శించారు. “తులం బంగారం అన్నాడు మాట తప్పిండు” అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిపై ధ్వజమెత్తారు.గత ప్రభుత్వ హయాంలో ఉన్న అభివృద్ధిని గుర్తుచేస్తూ, కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రైతులు, యువతులు, మహిళలు ప్రగతి సాధించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గాన్ని మోసం చేస్తోందని ఆరోపించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, పార్టీ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి, మండల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకుని ఓటమికి అడ్డుకట్ట వేయాలని నేతలు పిలుపునిచ్చారు.

## ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు




**ఆమనగల్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని ఆమనగల్ పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి కార్యకర్తలతో ఆనందం పంచుకున్నారు.ఖర్గే మరెన్నో శుభ సంవత్సరాలు అందించాలని ఆకాంక్షిస్తూ, నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వస్పుల మానయ్య, అనిత విజయ్, శ్రీనివాస్ రెడ్డి అలీం, శ్రీకాంత్, కొండల్ రెడ్డి, ఫరీద్ కుమార్ గౌడ్, పుసలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

## చింతల రామచంద్రారెడ్డి



**నాగర్ కర్నూల్, జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ క్రాస్ రోడ్‌లోని జె ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల జరగగా, కార్యకర్తలలో విశ్వాసం నింపే పల్లవి వినిపించింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మెజారిటీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. పల్లె ప్రజల మధ్యకి వెళ్లి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు వాస్తవానికి దూరమైందని స్పష్టంగా చెప్పాలని సూచించారు. నిజమైన అభివృద్ధి మోదీ పాలన వల్లనే సాధ్యమైందని ప్రజలకు నైపుణ్యంగా వివరించాలని కోరారు.జిల్లా ఎన్నికల ప్రభారీ బొక్కా నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ప్రతి బూత్‌లో 51 శాతం ఓట్లు సాధించడం లక్ష్యంగా కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని చెప్పారు. %వీూ, మీూూ% స్థాయిలో విజయానికి, స్థానిక సంస్థల గెలుపు కీ అయిన విషయాన్ని వివరించారు. మండల స్థాయిలోనే కార్యశాలలు నిర్వహించి, కార్యకర్తలను సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థాయిలో పార్టీ జెండా ఎగురేలా నాయకులు కలిసి పనిచేయాలని సూచించారు.కార్యశాలలో పాల్గొన్న మాజీ ఎంపీ పోతుగంటి రాములు, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గెలుపు అవకాశం లేదని, బీజేపీనే ప్రజలకు సరైన పార్టీ అని పేర్కొన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే గెలుపు ఖాయం అంటూ పార్టీపై విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్, రాష్ట్ర నేతలు నెడనూరి దిలీప్ చారి, సోలంకి శ్రీనివాస్, బుసిరెడ్డి సుబ్బారెడ్డి, మంగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వాసవి మిడ్‌కాన్ -2025 విజయవంతం




**రాజమండ్రి, జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాజమండ్రిలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మిడ్‌కాన్ -2025 కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. విలాసవంతమైన వేదిక, బహుమతులు, ఆతిథ్యం వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఐఎన్పీ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ నేతృత్వంలో, చైర్మన్ బోడ సూర్యప్రకాశ్ సమన్వయంతో వాసవి సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత కల్పిస్తూ "చిరు సన్మానం" నిర్వహించారు. దేశ, విదేశాల నుండి వాసవి క్లబ్ గవర్నర్లు, అధ్యక్షులు, ఐఈఎస్ అధికారులు ఈ వేడుకకు హాజరయ్యారు.కరీంనగర్ నుంచి వాసవి కాపుల్స్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా జగదీష్, వనితా క్లబ్ అధ్యక్షురాలు జిల్లా రజిత, శాతవాహన క్లబ్ అధ్యక్షుడు మునీందర్, ఏంజెల్స్ క్లబ్ వజ్రలక్ష్మి, వాగ్దేవి క్లబ్ రూపశ్రీ, ఎం.ఆర్ క్లబ్ తిరుమలేష్ పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ "నయా" కార్యక్రమంలో కళా విందు



**కరీంనగర్, జూలై 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ దేశరాజపల్లెలో అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో "నయా" పేరుతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కళా వైభవాన్ని చాటాయి. డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు విద్యా ప్రణాళికలతో పాటు కళల ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు.ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయగా, "విద్యార్థి జీవితం విలువైనది రా!" నాటిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేకుర్తి లయన్స్ ఆసుపత్రి ద్వారా ఆంధత్వం నిర్మూలనకు అడుగు



**కరీంనగర్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆర్థికంగా వెనుకబడిన గోదావరిఖని పరిసర ప్రాంత ప్రజల కోసం రేకుర్తి లయన్స్ కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత కంటి క్యాంపు నిర్వహించారు.కంటి చూపు లోపంతో బాధపడుతున్న 30 మంది పేదవారికి అనుభవజ్ఞులైన డాక్టర్ మైమునా గారు ఆధునిక పరికరాలతో క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేశారు. రవాణా, మందులు, అద్దాలు, భోజనం వంటి సదుపాయాలను ఆసుపత్రి వైస్ చైర్మన్ లయన్ చిదురు సురేష్ సమకూర్చగా, చికిత్స అనంతరం వారి స్వగ్రామాలకు పంపించారు.కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా వైశ్యసేవకేంద్రం, ఆసుపత్రి సభ్యులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి తపస్ కృషి



**మానకొండూర్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తపస్ ఉపాధ్యాయ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అన్నమనేని తిరుపతిరావు నేతృత్వంలో మానకొండూర్ మండలంలోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్సీ మల్క కొమురయ్య గారి సహకారంతో తపస్ సంఘం కృషి చేస్తున్నదని ఆయన తెలిపారు.ప్రాథమిక వసతుల కల్పన, ఆరోగ్య కార్డులు, హెచ్‌ఎం పోస్టుల మంజూరు, వేతన సమస్యలు, బకాయిల విడుదల, పీఆర్సీ అమలు, బోధనేతర పనుల తగ్గింపుపై తపస్ రాష్ట్ర, జిల్లా శాఖలు ప్రభుత్వానికి వినతులు అందించుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో తపస్ సభ్యత్వాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ శ్రీమూర్తి అశోక్, కార్యదర్శులు రవి కిరణ్, కమలాకర్ రావు, మురళీమోహన్, మండల అధ్యక్షులు జక్కం వేణుమాధవ్, శ్రీనివాస్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్పీ మహేష్ బాబు మృతి పట్ల టీఎన్జీవోల సంతాపం



**కరీంనగర్, జూలై 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్‌లో హుజురాబాద్ ఏసీపీ మాధవి గారి భర్త డీఎస్పీ మహేష్ బాబు గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. ఈ సందర్భంగా టీఎన్జీవో సంఘం నేతలు మాధవి గారిని పరామర్శించి, మహేష్ గారి చిత్రపటానికి నివాళు లర్పించారు.సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

# సిపిఐ జిల్లా 3వ మహా సభలను జయప్రదం చేయండి




**కల్వకుర్తి, జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి పట్టణంలోని సిపిఐ కార్యాలయం లో సిపిఐ నియోజకవర్గ ఇంచార్జి పులిజాల పరశురాములు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశం లో వారు మాట్లాడుతూ ఆగష్టు 1, 2వ తేది లో సిపిఐ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా 3వ మహాసభలు కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆగష్టు 1న హైదరాబాద్ చౌరస్తా వద్ద ఉన్న మార్కెట్ యార్డ్ లో మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు . ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ నరసింహ హాజరవుతున్నారు. ఆగష్టు 2వ తేదీన ఎంపిడివో కార్యాలయం ఎదురుగా ఉన్న శు భం ఫంక్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుంది. నాగర్ కర్నూల్ జిల్లా నలు మూలల నుంచి సిపిఐ కామ్రేడ్స్ పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ శ్రీనివాసులు ఊర్కొండ సిపిఐ మండల కార్యదర్శి దార దాసు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో మోదీ కానుకగా సైకిళ్ల పంపిణీ



**జమ్మికుంట, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కేంద్రమంత్రి బండి సంజయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని "మోదీ కానుక"గా 10వ తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ కార్యక్రమం జమ్మికుంటలో నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో 20,000 సైకిళ్లను కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని పేద విద్యార్థులకు దశలవారీగా పంపిణీ చేస్తున్నారు. స్కూల్‌కు రవాణా సౌకర్యం లేని విద్యార్థులకు ఉపయుక్తంగా ఈ కార్యక్రమం మారిందని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, హెడ్‌మాస్టర్లు, టీచర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ కార్యశాల



**కరీంనగర్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా రెపరెపలాడించేందుకు బీజేపీ శ్రేణులు సిద్ధమవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు పిలుపునిచ్చారు. కరీంనగర్‌లో జరిగిన జిల్లా ఎన్నికల కార్యశాలలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజాభీష్టం కోల్పోయాయని, గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం మాత్రమే కట్టుబడి పనిచేస్తుందని వ్యాఖ్యానించారు.సమావేశంలో రాష్ట్ర పార్టీ సూచనల మేరకు కార్యకర్తలు ఎన్నికల విజయాన్ని లక్ష్యంగా ఉంచుకోవాలని, మండల, జిల్లా స్థాయిలో కార్యాచరణ చేపట్టాలని నేతలు సూచించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బాస సత్యనారాయణ రావుతో పాటు రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భగత్ నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా హరిప్రసాద్




**కరీంనగర్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భగత్ నగర్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘానికి శ్రీ కొల్లూరి హరిప్రసాద్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఆయనకు నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ, "సంఘం అంటే ఐక్యత, మానవసేవే మాధవసేవ" అనే సందేశాన్ని తెలియజేశారు. సంఘ అభివృద్ధితో పాటు సమాజ శ్రేయస్సు కోసం తన వంతు కృషిని అందిస్తానన్నారు.

# టంగుటూరు ఆటో డ్రైవర్లకు మాజీ ఎంపీటీసీ చేయూత

**ఆలేరు ప్రతినిధి జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** టంగుటూరు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ల కొరకు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ ఆలేరులోని ఆటోల అడ్డ వద్ద ఆటోలు నిలుపుట కొరకు మట్టి పోయించడం జరిగింది.అదే విధంగా అడ్డ వద్ద చెట్లు నాటిన ప్రకృతి ప్రేమికుడు ఇక్కిరి సిద్దులు ని సన్మానించారు.

# శ్రీ వెంకటేశ్వర ఆలయంలో వొడితల ప్రణవ్ ప్రత్యేక పూజలు



**హుజురాబాద్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హుజురాబాద్ పట్టణంలోని కేసీ క్యాంప్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత గాయత్రి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనభోజన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

# ఖర్గేకి జన్మదిన శభాకాంక్షలు తెలిపిన మంత్రి, ఎంపీ



**న్యూ ఢిల్లీ, జూలై 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఖర్గేకి పుష్పగుచ్ఛం అందజేసి ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో పార్టీకి మార్గదర్శకత్వం అందించాలని కోరారు. ఖర్గే నేతృత్వం దేశ రాజకీయాల్లో స్థిరత, విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని నేతలు అభిప్రాయపడ్డారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీనింగ్‌కు ముందస్తు చర్యలు



**రామగుండం, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
33వ డివిజన్‌లో వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అండర్ గ్రౌండ్ డ్రైనేజ్‌లో మట్టిపూడిక పనులు చేపట్టారు. ఫై ఇంక్లైన్ చౌరస్తా-భవాని యూత్ వీధిలో డ్రైనేజ్ జమ్మితో నీరు పైకి రావడంతో, స్థానికులు సమస్యను మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన స్పందించి రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, మున్సిపల్ అధికారుల సహకారంతో మట్టి పూడికను తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా అధికారుల వేగవంతమైన స్పందన పట్ల డివిజన్ ప్రజల తరఫున మాజీ కార్పొరేటర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఏసీపీ తండ్రి మృతి పట్ల బీజేపీ నేతల పరామర్శ



**పెద్దపల్లి, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ తండ్రి మరణ వార్త తెలుసుకున్న బీజేపీ నేతలు ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, కార్యదర్శి మహేందర్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
-జిల్లాలో మొత్తం 14 వేల నూతన రేషన్ కార్డుల పంపిణీ
-సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులకు చంద్రంపేట రైతు వేదికలో రేషన్
-అర్హులైన పేదలందరికీ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.




**సిరిసిల్ల,జులై 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట రైతు వేదికలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆయా వార్డులకు చెందిన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. సిరిసిల్ల పట్టణంలోని అర్హులైన 2610 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని వెల్లడించారు. అలాగే ఇప్పటికే ఉన్న కార్డుల్లో మొత్తం 4527 మందిని అదనంగా చేర్చామని వెల్లడించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం 21 వేల రేషన్ కార్డుల లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అవుతున్నాయని తెలిపారు.

**అన్నిటికి కీలకం**

రేషన్ కార్డు చాలా కీలకమైన డాక్యుమెంట్ అని, ఆధార్ కార్డు, కరెంట్ కనెక్షన్ , ప్రభుత్వ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలకు రేషన్ కార్డు ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, గుర్తింపు కోసం కూడా ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. జిల్లాలో నూతనంగా 14 వేల లబ్దిదారులకు రేషన్ అందించేందుకు కార్డులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. నూతన రేషన్ కార్డు ద్వారా ఇందిరమ్మ ఇండ్లు, ఫించన్ వంటి అనేక సంక్షేమ పథకాలకు అర్హత వస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. రేషన్ కార్డులను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంకా కార్డు రాని వారు ఉంటే సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కే కే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఎం సివిల్ సప్లై రజిత, లబ్ధిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓదెల గ్రామంలో మానేరు నీరు

**- ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ**



**పెద్దపల్లి, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఓదెల మండల కేంద్రంలో 90 లక్షలతో రెండు నూతన వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు, మానేరు వాగు నుండి పైపు లైన్ ద్వారా త్రాగు నీటి సంపును ప్రారంభించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు. ఇప్పుటి వరకు 34 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సు, 500 గ్యాస్, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలు ప్రజలకు అందించామన్నారు. ప్రతి మహిళకు చీరలు, రైతుల వద్ద కొనుగోలు, ఇసుక సరఫరాలో పారదర్శకత వంటి అంశాలను ప్రస్తావించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధి కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శ



**కల్వకుర్తి, జూలై 21 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కల్వకుర్తి పట్టణము లో నివాసముంటున్న మాజీ ఎంపీపీ మణెమ్మ నిరంజన్ కుటుంబాన్ని పరామర్శించారు. వంగూర్ మాజీ ఎంపీపీ మణెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద ఉంటుంది ఈ విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ పరామర్శించారు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు అదేవిధంగా తనవంతుగా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ధైర్యంగా ఉండాలని భరోసా గా మేము ఉన్నామని అని అన్నారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ శ్రీశైలం,మాజీ వైస్ ఎంపీపీ గోవర్ధన్ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ గౌడ్ రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు లక్ష్మీనరసింహా రెడ్డి ,మాజీ ఎంపీటీసీ లచ్చి రామ్ నాయక్ శ్రీను గుప్తా మరియు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బీసీల ఐక్యత కోసం గ్రామ బాట కార్యక్రమం



**వెల్దండ, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో బీసీల ఐక్యతను దృఢపరచేందుకు "గ్రామ బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. బీసీ ఉద్యమ చైతన్యం పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానిక బీసీ సంఘ నాయకులు బ్రహ్మయ్య, యాదగిరి, దుగ్గాపురం యాదయ్య, మల్లేష్ యాదవ్, నెంట గణేష్, నెంట శ్రీను, నెంట మహేష్ కుమార్, వరికుప్పల విజయ్, వరికుప్పల శివ, శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్ భవనం పనులను పరిశీలించిన కలెక్టర్



**ముస్తాబాద్, జూలై 21(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న తహసిల్దార్ కార్యాలయ భవన పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. నిర్మాణ నాణ్యత, పూర్తి చేయాల్సిన పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు. రైతు వేదికలో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం ఆధ్వర్యంలో 28 కుట్టు మిషన్లను మహిళలకు అందించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ, ఈ మిషన్ల సద్వినియోగంతో మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కే.కే. మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, తహసిల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీలో పాల్గొన్న నాయిని



**హనుమకొండ, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని గోకుల్ నగర్, అంబేద్కర్ నగర్‌లో 2469 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పేద కుటుంబాలకు రేషన్ కార్డులు సంజీవని లాంటివని, పదేళ్ల నిరీక్షణకి ప్రజా ప్రభుత్వం చరమగీతం పలికిందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలు అట్టడుగు వర్గాలకు అందేలా రూపొందించబడ్డాయని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే పాలన కొనసాగుతోందని చెప్పారు. పుట్టినరోజు సందర్భమైనప్పటికీ కార్యక్రమాన్ని రద్దు చేయకుండా ప్రజలతో కలిసి జరిపినందుకు గర్వంగా ఉందని నాయిని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**హైదరాబాద్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఓడరేవులు, జల మార్గాలు, నౌకానిర్మాణ శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన "బిల్స్ ఆఫ్ లేడింగ్ బిల్ - 2024"పై బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రకటించారు. ఈ బిల్లు దేశ వాణిజ్య రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు దగ్గర చేస్తుందని, తెలంగాణకు ప్రత్యేకంగా లాభదాయకమవుతుందని పేర్కొన్నారు. తెలంగాణ తీరరహిత రాష్ట్రం అయినప్పటికీ ఐటీ, ఫార్మా, టెక్స్టైల్స్ వంటి రంగాల్లో విదేశాలకు అనేక ఎగుమతులు చేస్తోందని ఎంపీ వివరించారు. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ సుమారు 10 బిలియన్ డాలర్ల మేరకు ఎగుమతులు చేసినట్టు పేర్కొన్నారు. మధ్యతరహా మరియు చిన్న పరిశ్రమల్లో ఉత్పత్తి చేసిన వస్తువులు సముద్ర మార్గం ద్వారా విశాఖపట్నం, చెన్నై పోర్టుల ద్వారా విదేశాలకు చేరుతున్నాయని తెలిపారు. ఈ బిల్లుతో ఫార్మా కంపెనీలతో పాటు చిన్న ఎగుమతిదారులకు న్యాయబద్ధమైన హక్కులు, స్పష్టత కలుగుతాయని ఎంపీ అన్నారు. 1856 నాటి పాత చట్టాన్ని రద్దు చేసి, కొత్త అవసరాలకు తగ్గట్టుగా రూపొందించిన ఈ బిల్లుతో రవాణా రంగంలో మోసాలను అడ్డుకోగలిగే స్థితి ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ ఐటీ కంపెనీలను దృష్టిలో ఉంచుకొని ఈ-బిల్ వ్యవస్థకు ప్రాధాన్యం కల్పించాలని సూచించిన ఆయన, నాన్-నెగోషియబుల్ సీ వేబిల్స్ వాడుతున్న తెలంగాణ ఎగుమతిదారులకు కూడా రక్షణ లభించేలా చట్టబద్ధ గుర్తింపు ఇవ్వాలన్నారు. హైదరాబాద్ డ్రైపోర్ట్, రీజనల్ రింగ్ రోడ్ వంటి మౌలిక వనరులను ఈ చట్టంతో అనుసంధానిస్తే, తెలంగాణకు మరింత ఊపిరిలా పని చేస్తుందని పేర్కొన్నారు. చిన్న వ్యాపారులు, ఎగుమతిదారుల కోసం ప్రత్యేక ట్రిబ్యునల్స్ ఏర్పాటు చేయాలని, కేసుల పరిష్కారం కోర్టుల చుట్టూ తిరగకుండా సులభంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర సూచించారు. ఈ బిల్లుతో వాణిజ్య రంగానికి నమ్మకం, పారదర్శకత, ప్రామాణికత కలుగుతుందని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి, దేశ వాణిజ్య విధానాలకు ఇది బలాన్నిచ్చే ముఖ్యమైన అడుగుగా నిలుస్తుందని ఎంపీ రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు.

## పుట్టినరోజు సందర్భంగా భద్రకాళి దేవి, రుద్రేశ్వర స్వామి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే దంపతులు



**వరంగల్, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పశ్చిమ వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన జన్మదినాన్ని పురస్కరించుకొని కుటుంబ సమేతంగా హనుమకొండ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనాలు అందుకున్నారు. తదుపరి, చారిత్రక వేయి స్థంభాల దేవాలయంలో రుద్రేశ్వర స్వామివారిని దర్శించి అభిషేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు వారి సతీమణి నీలిమా రెడ్డి, కుమార్తె, అల్లుడు డాక్టర్ గోదా విష్ణు రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, పార్టీ నేతలు, భక్తులు హాజరయ్యారు.


## దేవాలయాల అభివృద్ధికి కృషిచేస్తా

### ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీ కృష్ణ



**అచ్చంపేట, జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్):** అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామంలో కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మామిళ్ళపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఆవరణంలో చెట్లు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం, త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ నరసింహారావు, మరియు మండల సీనియర్ నాయకులు స్థానిక నాయకులు కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన వివరాలు



**ఇబ్రహింపట్నం,జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఇబ్రహీంపట్నం ,యాచారం మండలం లో పర్యటించనున్నారు. పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి ఉదయం 10:30 నుండి యాచారం ఇబ్రహీంపట్నం మండలాల్లోని పలు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 10:30 గున్ గల్ గ్రామం., 11:30 ని"తులే కళాన్(పెతుళ్ళ) , 12:30 ని"తులే కుర్ధు.(చింతూల్ల). 1:00 గం "చౌదర్ పల్లి. 2:00 గం"యాచారం మండల ఆఫీస్ లో కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ చెక్కుల పంపిణి. 3:00 గం"మొండి గౌరెల్లి గ్రామంలో కార్యక్రమంలో పాల్గొంటారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

## ఘనంగా లయన్స్ క్లబ్ ఇన్స్టలేషన్ వేడుక




**షాద్ నగర్, జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్)** లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ 14వ వార్షికోత్సవ ఇన్స్టలేషన్ కార్యక్రమం కేకేఆర్ కన్వెన్షన్ హాల్‌లో జయప్రదంగా జరిగింది. లయన్ రవికుమార్ అధ్యక్ష పదవికి లయన్ రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేశారు. సెక్రటరీగా విజేందర్ రెడ్డి, ట్రెజరర్‌గా శ్రీ రామ్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్‌గా లింగా రెడ్డి బాధ్యతలు చేపట్టారు. కొత్త సభ్యులకు లయన్ డా. శశికాంత్ ప్రమాణం చేయించారు. "సమాజానికి సేవలు విస్తరించండి" అంటూ ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా ప్రముఖ లయన్స్ సభ్యులు, రీజియన్ అధికారులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. మాస్టర్ అఫ్ సెర్మనీగా మదన్ మోహన్ రెడ్డి, శివనాగయ్య నిర్వహించారు.

## జీవనజ్యోతి మహిళా సంఘానికి నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి



**సిరిసిల్ల, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వీరన్నపల్లి మండల కేంద్రంలోని జీవనజ్యోతి సమైక్య మహిళా సంఘం భవన నిర్మాణానికి 5 లక్షల ఎంపీ నిధులను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంజూరు చేశారు. భాజపా జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ప్రొసీడింగ్ కాపీని సంఘ ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు లకపతి నాయక్, పొన్నాల తిరుపతిరెడ్డి, పిట్ల నాగరాజు, పల్లం అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం



**యాచారం,జూలై 21(నీలగిరి ఎక్స్ ప్రెస్ )** : ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమనీ యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న ఆలయాలను దర్శించుకోవడానికి ఆర్‌టీసీ ఎండీ సజ్జనార్ నేతృత్వంలో ప్రత్యేక ప్యాకేజీలను ఏర్పాటు చేసి ఏసీ, నాన్ ఏసీ బస్సులను నడప డం హర్షనీయమన్నారు. ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నర్సప్ప మరియు సిఐ రాజేష్ ని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మనించారు. డిపో మేనేజర్ మాట్లాడుతూ పెండ్లి, ఇతర ఫంక్షన్లకు ఆర్టీసీ బస్సులను అద్దెకు ఇస్తామని తెలిపారు. ఆర్టీసీ బస్సుల్లో సురక్షితం గా ప్రయాణించాలని సూచించారు. ఈ సంద్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ... మాల్ గ్రామానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మాల్ నైట్ హాల్ట్ బస్సు సౌకర్యం కల్పించినందుకు డిపో మేనేజర్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో సత్కరించడం జరిగింది అని చెప్పారు . మరియు మాల్ నుండి శ్రీశైలం వరకు దైవ దర్శనం కొరకు ఒక బస్సును బుక్ చేసినట్లు చెప్పారు . ఈ బస్సు మాల్ గ్రామం నుండి బయలుదేరి శ్రీశైలం మల్లికార్జున స్వామి దైవదర్శనమునకు కోసం డిపో మేనేజర్ కు డబ్బులు అందజేసినట్లు తెలిపారు . మాల్ మాజీ సర్పంచ్ చినోళ్ల పద్మజ జహంగీర్ మరియు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు అందరిని డిపో మేనేజర్ అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల్ మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్, కాంగ్రెస్ పార్టీ మాల్ గ్రామ శాఖ అధ్యక్షులు గిరి గాలయ్య, మరియు మాజీ వార్డు సభ్యులు దేరంగుల కృష్ణ, గొల్లపల్లి పాండయ్య ఆర్టీసీ ఈడబ్ల్యూ మెంబర్ ఎంసీ జంగయ్య ఆర్టీసీ డిపో స్టాప్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పెంపు కోసం మహాధర్నాకు మాదిగ పిలుపు






**ఆమనగల్లు, జూలై 21 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దివ్యాంగులు, ఆసరా పింఛనుదారుల పెన్షన్ల పెంపు కోసం ఉద్యమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆగ్రహం వ్యక్తం చేశారు. 19 నెలలు గడచినా పెన్షన్ల పెంపు వైపు ప్రభుత్వం మొహం చించకపోవడంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఆగస్టు 13న హైదరాబాద్‌లో "మహాగర్జన" పేరుతో లక్షలాదిమందితో మహాధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించిన ఆయన, "పెన్షన్లు పెంచే హామీ నెరవేర్చలేకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలి" అంటూ డిమాండ్ చేశారు. "ఏపీలో పెన్షన్లు పెంచి ఇస్తున్నారు, తెలంగాణలో ఎందుకు కాదు?" అని ప్రశ్నించారు. వికలాంగుల హక్కుల పోరాటంలో ముందు వరసలో ఉంటానని, ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. "ఆరోగ్యశ్రీ, పెన్షన్ల పెంపు వంటివి మా ఉద్యమాల ఫలితమే" అని ఆయన గుర్తుచేశారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారీ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా కార్యకర్తలు, విహెచ్పీఎస్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని మాదిగకు మద్దతు ప్రకటించారు. పెన్షన్ల పెంపు నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉద్యమం ముదురుతోంది.